# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
## విశాఖ రీజియన్

**S.T. LIMITED RECRUITMENT** ద్వారా కాంట్రాక్టు డ్రైవర్లు కొరకు ఉద్యోగ ప్రకటన
(షెడ్యూల్డ్ తెగల అభ్యర్థుల కొరకు మాత్రమే)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విశాఖ రీజియన్‌లో నెలవారి ప్రాతిపదికపై డ్రైవర్ల ఉద్యోగాలకు కాంట్రాక్టు ప్రాతిపదికన విశాఖ రీజియనల్‌లో ఉద్యోగ నియామకములు నిర్వహించబడును. ఈ ఉద్యోగ నియామకముల కొరకు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థుల నుండి మాత్రమే ధరఖాస్తులు కోరబడుచున్నవి. స్థానికులకు మెరిట్ పై 80% మరియు కంబైండ్ మెరిట్ పై స్థానికేతరులకు 20% పద్ధతిపై నియామకాలు జరుగును. స్థానికేతరులుగా ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన 12 జిల్లాల వారిని మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును.

| బ్యాక్‌లాగ్ ఖాళీల సంఖ్య | పురుషులు | మహిళలు |
|---|---|---|
| షెడ్యూల్డ్ తెగలు | 46 | 3 |

(పైన తెలిపిన ఖాళీల సంఖ్య తాత్కాలికము. అది పెరగవచ్చు లేదా తగ్గవచ్చును)

**కావలసిన అర్హతలు :**

1. వయస్సు 01-07-2016 నాటికి 22 సం॥లకు ఎక్కువ మరియు 45 సం॥లకు తక్కువ కలిగిన వారై వుండాలి.
2. ఎత్తు 160 సెం॥మీ కన్న తక్కువ ఉండరాదు.
3. విద్యార్హతలు : తెలుగు లేదా ఉర్దూ చదవడం మరియు వ్రాయడం వచ్చి వుండాలి.
4. **డ్రైవింగ్ లైసెన్స్ :**
   ఎంపిక తేదీ నాటికి అభ్యర్థులు తప్పనిసరిగా 18 నెలలు తక్కువ కాకుండా నిరవధికంగా హెచ్.టి.వి./హెచ్.జి.వి./హెచ్.పి.వి. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.
5. వికలాంగులు ఈ ఉద్యోగమునకు అనర్హులు
6. **వేతనము:** నెలకు రూ॥13,700/-లు కన్సాలిడేటెడ్ వేతనము చెల్లించబడును.
7. **నిర్ణీత ధరఖాస్తు ఫారములు :-**

అ) ది.08-07-2016 నుండి అని పనిదినములలో ఉదయం గం॥10-30ల నుండి సాయంత్రం గం॥17-00ల వరకు విశాఖ జిల్లాలోని అన్ని డిపో మేనేజరు వారి కార్యాలయములలో ది. 25-07-2016 వరకు ఒక ధరఖాస్తు రూ॥100/-ల నగదు చెల్లించి పొంద వచ్చును. అన్ని విధాల పూర్తి చేసిన ధరఖాస్తులను ఏ డిపో మేనేజరు కార్యాలయములో కొనుగోలు చేసినారో, అచ్చటనే ది.25-07-2016 సాయంత్రం గం॥17-00ల లోగా అందచేయవలెను.

ఆ) ఖాళీ ధరఖాస్తుల జిరాక్సు కాని, బయట ఏజన్సీల ద్వారా విక్రయించబడినవి కాని పరిగణలోనికి తీసుకొనబడవు-అట్టివాటిని ఎట్టి పరిస్థితులలోను పరిశీలించ బడవు.

ఇ) అసంపూర్ణ మరియు ధృవీకరణకు సంబంధించిన పత్రములు జతపర్చని ధరఖాస్తులు పరిశీలించ బడవు.

ఈ) ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజివారిచే, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. పాడేరు వారిచే, స్పాన్సర్ చేయబడిన అభ్యర్థులు మరియు జిల్లా సైనిక సంక్షేమ బోర్డుచే స్పాన్సర్ చేయబడిన మాజీ సైనిక ఉద్యోగులు (S.T) కూడా పై రుసుము చెల్లించి ధరఖాస్తు పొంద వచ్చును.

8. <u>ధరఖాస్తుల ధాఖలాకు చివరి తేది</u> : అన్ని విధాల పూర్తి చేసిన ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది. 25-07-2016 సాయంత్రం గం॥17-00ల వరకు. చివరి తేది మరియు సమయం ఎట్టి పరిస్థితులలోను పొడిగించబడవు. కావున ముందుగా ధరఖాస్తు చేయవలసినదిగాను మరియు ఏవేని జాప్యాలు వగైరాలకు కార్పొరేషన్ బాధ్యత వహించదని గమనించవలసినదిగాను ఔత్సిక అభ్యర్థులకు సూచన.

9. <u>ఎంపిక విధానం:</u> నిర్ణీత తేదిలో (25-07-2016) అందిన ధరఖాస్తుల ఆధారముగా శారీరక, సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్, కుల ధృవీకరణ మొదలగు పత్రము పరిశీలన మరియు డ్రైవింగ్ టెస్టుల ద్వారా ఎంపిక జరుగును. ఎటువంటి కారణములు తెలుపకుండగనే ఏ దశలోనైనా, ఏ సమయంలోనైనా నియామకపు ప్రక్రియ రద్దు చేసే హక్కు సంస్థకు గలదు.

10. <u>ధరఖాస్తుకు తప్పని సరిగా జతపర్చవలసిన డాక్యుమెంట్లు నకళ్ళు</u> :-

1. పుట్టిన తేది ధృవపత్రము.
2. విద్యార్హతలుకు సంబందించిన ధృవపత్రములు.
3. చదువుకున్న అభ్యర్థులు **Study Certificate** 4వ తరగతి నుండి 10వ తరగతివరకు.
4. హెచ్.టి.వి./హెచ్.జి.వి/హెచ్.పి.వి. డ్రైవింగ్ లైసెన్స్.
5. డ్రైవింగ్ లైసెన్స్ యొక్క **(Genuineness Certificate)** నిర్ధారణ పత్రం సంబందిత రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధారిటీ వారిచే జారీ చేయబడినది.
6. శాశ్వత నివాస ధృవపత్రము **(Permanent integrated Residential Certificate)**
7. పర్మినెంట్ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ సర్టిఫికెట్ లేని పక్షంలో 6 నెలలు లోపుగా రెవెన్యూ అధికారులు చే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం.
8. రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు మరియు స్వంత చిరునామా కలిగిన రూ॥10/-లు పోస్టల్ స్టాంప్ అంటించిన 20“×10“ సెం.మీ సైజు కవర్లు రెండు ధరఖాస్తు ఫారంనకు జత చేయాలి.
9. మాజీ సైనికోద్యోగులు డిశ్చార్జ్ సర్టిఫికెటును జత పరచవలెను.
10. ఈ నోటిఫికేషన్ తేది నాటికి (7 సం॥ల ముందు నుండి విశాఖ జిల్లాలో నివాసము ఉన్న యెడల) నివాశ ధృవపత్రము సంబందిత ఎం.ఆర్.ఓ/తహశీల్దారు/వి.ఆర్.ఓ. వారిచే జారీ చేయబడినది.

వివరములకు ఆర్టీసి వెబ్‌సైట్ **http://www.apsrtc.gov.in** లో చూడగలరు మరియు విశాఖ రీజియన్ పరిధిలో గల ఏదైన ఆర్టీసీ మేనేజరు వారి కార్యాలయములనందు తెలుసుకొనగలరు.

**No.P1/684(2)/2016-RM/VSP**
తేది : 29-06-2016

రీజనల్ మేనేజరు
విశాఖ రీజియన్
విశాఖపట్నం.